నీలగిరి బడ్జెట్ రూ.125.78 కోట్లు


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి


సమావేశానికి హాజరైన పాలకవర్గ సభ్యులు

- ఆమోదించిన పాలకవర్గం
- మంత్రి సహకారంతో పట్టణాన్ని సమగ్రాభివృద్ధి చేస్తాం
- చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: నీలగిరి మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం సోమవారం మున్సిపల్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. 2024–25 ఆర్థిక సంవత్సర బడ్జెట్ రూ.125 కోట్ల 78 లక్షల 40 వేలను పాలకవర్గం ఆమోదించింది. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నాటికి అంచనా ప్రారంభ నిల్వ రూ.704.85 లక్షలు చూపించారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో అంచనా సాధారణ ఆదాయం రూ.61 కోట్ల 50 వేలు. కాగా అంచనా సాధారణ వ్యయం రూ.60 కోట్ల 32 లక్షల 52 వేలు. 2024–25 అంచనా క్యాపిటల్ ఆదాయం రూ.125 కోట్ల 78 లక్షల 40 వేలు. వ్యయం రూ.125 కోట్ల 78 లక్షలు చూపించారు. డిపాజిట్లు, అప్పులు రూ.4 లక్షల 20 వేలు అని అంచనా వేసి బడ్జెట్ రూపకల్పన చేశారు.

మంత్రి సహకారంతో పట్టణ సమగ్రాభివృద్ధి

నీలగిరి పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బడ్జెట్ ఆమోదించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఏడాది బడ్జెట్ అంకెల గారడీ చేసి రాబడి చూపించారన్నారు. ప్రస్తుతం వాస్తవిక బడ్జెట్‌ను అంచనా వేసి బడ్జెట్‌ను రూపొందించామన్నారు. మున్సిపల్ కౌన్సిల్ అనుమతి లేకుండా కలెక్టర్, ఎస్పీ బంగ్లాలకు రంగులు, బొమ్మలకు, దశాబ్ది ఉత్సవాలకు, ఫ్లెక్సీలకు లక్షల రూపాయలు ఖర్చు చేశారని, అన్ని వివరాలను వచ్చే నెలలో శ్వేతపత్రం రూపంలో వెల్లడిస్తామన్నారు. గత నాలుగేళ్లలో ప్రతి వార్డు అభివృద్ధికి కేవలం రూ.37 లక్షల చొప్పున మాత్రమే ఇచ్చారని, మెయిన్ రోడ్డు ఒక్కటి చూపి పట్టణమంతా అభివృద్ధి చేసినట్లు చెప్పుకున్నట్లు విమర్శించారు. ఇక నుంచి ప్రతి అభివృద్ధి పని కౌన్సిల్ ఆమోదంతోనే జరుగుతుందన్నారు. గతంలో మున్సిపాలిటీ అభివృద్ధి నిధులను ఎలా దారి మళ్లించారో అన్ని లెక్కలను తీసి కౌన్సిల్ ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. 2019 మున్సిపల్ యాక్టును మార్చి అసంపూర్తి చట్టం తెచ్చిన గత సర్కార్ స్థానిక సంస్థల ప్రతినిధుల హక్కులను కాలరాసిందన్నారు. విలీన గ్రామాల్లో పూర్తి స్థాయిలో సీసీరోడ్లు వేస్తామని, పాత పట్టణం పరిధిలో యూజీడీని పూర్తి చేస్తామన్నారు. కులాయి బిల్లులు, ఆస్తి పన్ను బిల్లుల వసూలుకు పాలకవర్గ సభ్యులంతా సహకరించాలని కోరారు. అనంతరం బడ్జెట్ ఎజెండా ఆమోదిస్తున్నట్లు చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

గత ఏడాది తీసుకొచ్చిన బడ్జెట్ అంకెల గారడీ అని, ప్రస్తుత బడ్జెట్ వాస్తవికత బడ్జెట్ అని కౌన్సిలర్ ఖయ్యూంబేగ్ అన్నారు. గతంలో మున్సిపాలిటీకి చెందిన దాదాపు రూ.50 కోట్లు ఇతర పనులకు దారి మళ్లించారని, దీనిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. బీజేపీ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ మాట్లాడుతూ గతంలో జరిగిన తప్పులను బయటకు తీసి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ మాట్లాడుతూ శ్మశాన వాటిక పనులు మూడున్నర కోట్ల రూపాయలతో చేపట్టారని, ఈ పనుల్లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాతబస్తీ ప్రాంతంలో 40 ఏళ్లక్రితం నుంచి ఉన్న ఇళ్లకు సంబంధించిన వారసులకు ఓనర్‌షిప్ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు. వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ మాట్లాడుతూ అనుభవం ఉన్న చైర్మన్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని అన్నారు. అదే విధంగా పలువురు కౌన్సిలర్లు బడ్జెట్‌పై మాట్లాడారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఈఈ రాములు, పాలకవర్గ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


మాట్లాడుతున్న గుమ్ముల మోహన్‌రెడ్డి

నల్లగొండ: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ బాబా ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ అమలుచేస్తున్న 2 గ్యారంటీ పథకాలు, అమలు చేయబోయే మిగతా 4 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. బూత్ స్థాయి నుంచి యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొని రాజా రమేష్ యాదవ్, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామ్‌సింగ్, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కొప్పు నవీన్‌గౌడ్, మంచికంటి సిద్దార్థ, శంకర్ యాదవ్, వంశీ, నందిని, అజహారుద్దీన్, ఇర్ఫాన్, రబ్బానీ, బాసీత్, దాసరి విజయ్, గొని నరేష్, పవన్ కుమార్, సుల్తాన్, సాయిరాం, ఇంతియాజ్, వినయ్, కడారి లోహిత్‌లు పాల్గొన్నారు.

ముగిసిన ఆలయాల బ్రహ్మోత్సవాలు


కనగల్: అగ్నిగుండాల కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు


కేతేపల్లి : భీమారంలో బోనాల వేడుకల్లో పాల్గొన్న మహిళలు

కనగల్: మండల పరిధిలోని పగిడిమర్రి గ్రామంలో గల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిశాయి. చివరిరోజు తెల్లవారు జామున అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించారు. భక్తులు నిప్పులపై నడిచి మొక్కులు తీర్చుకున్నారు. 4రోజుల పాటు ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేసిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రమాద యశోదమ్మ మాజీ సర్పంచ్‌లు గోలి నర్సిరెడ్డి, గోలి జగాల్‌రెడ్డి, సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, ఇడుకుళ్ల రవీందర్, ఎర్రమాద వెంకట్‌రెడ్డి, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, సుంకిరెడ్డి రవీందర్‌రెడ్డి, కేశవరెడ్డి, సింగం మల్లేష్, సింగం సత్తయ్య, నాగవెల్లి సైదులు, ఇడుకుల్ల వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: మండలంలోని సరంపేట గ్రామంలోగల శ్రీ స్తంభగిరి లక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆరాధన, నివేదన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారు గ్రామ దేవాలయ ప్రవేశం చేయడంతో బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు ఆలయ అర్చకులు మారేపల్లి వెంకటాచార్యులు, ఆలయ ధర్మకర్త మారేపల్లి నర్సింహాచార్యులు తెలిపారు.

తిరుపతమ్మ తల్లికి బోనాలు

కేతేపల్లి : మండలంలోని భీమారం గ్రామంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్యస్వామి కల్యాణ ఉత్సవాలు సోమవారం ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు సోమవారం పసుపు, కుంకుమలతో అందంగా అలంకరించిన బోనాలను మహిళలు నెత్తిన పెట్టుకుని తిరుపతమ్మ ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనాల్లో తీసుకువచ్చిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. కోరిన కోర్కెలు తీరిన భక్తులు టెంకాయలు కొట్టి, యాటలను బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా యువకులు, మహిళల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక ఎంపీటీసీ బడుగుల రవీందర్, మాజీ సర్పంచులు బడుగుల శ్రీనివాస్‌యాదవ్, బడుగుల నరేందర్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు బడుగుల మురళయ్య, చిమట వెంకన్న, ఉపేందర్, బడుగుల చంద్రశేఖర్, కంపసాటి శ్రీనివాస్‌యాదవ్, రామకృష్ణ, బచ్చయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.


శాలిగౌరారం : బోనం సమర్పిస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

శివగంగా దేవాలయ పంచమ వార్షిక ఉత్సవాలు

శాలిగౌరారం: శాలిగౌరారం ప్రాజెక్టు ఆవరణలో ఉన్న యాదవుల ఆరాధ్య దైవం శివగంగా ఆలయ పంచమ వార్షిక ఉత్సవాలు రెండు రోజులుగా ఘనంగా జరిగాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆలయానికి చేరుకొని దేవతామూర్తులకు బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఉత్సవ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, బండపల్లి కొమరయ్య, చింత ధనుంజయ్య, బండారు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి


నల్లగొండ టౌన్ : ధర్నాలో మాట్లాడుతున్న పల్లా వెంకట్‌రెడ్డి

నల్లగొండటౌన్: ఆందోళన చేస్తున్న రైతులను కాల్చి చంపుతున్న మోదీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ ధర్నాలో పల్లా వెంకట్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించే వరకు రైతుల తరఫున పోరాడతామని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, ఉజ్జిని రత్నాకర్‌రావు, ఉజ్జిని యాదగిరిరావు, పల్లా దేవేందర్‌రెడ్డి, లొడంగి శ్రవణ్‌కుమార్, పబ్బు వీరస్వామి, గురిజ రామచంద్రం, బొడ్డుపల్లి వెంకట్‌రమణ, బొల్గూరి నర్సింహ, వెంకటేశ్వర్లు, నల్పరాజు రామలింగయ్య పాల్గొన్నారు.


నకిరేకల్ : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నకిరేకల్: ఢిల్లీలో రైతులపై కాల్పులను వ్యతిరేకిస్తూ నకిరేకల్‌లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం నల్లబ్యానర్‌తో నిరసన తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల, వెంకట్‌రెడ్డి, వంటిపాక వెంకటేశ్వర్లు, గురుజ స్వరూప, బొడ్డుపల్లి లక్ష్మీ, నరసయ్య, వంటిపాక కృష్ణ, నరసింహారెడ్డి, ఆది మల్లేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

డబ్ల్యూటీఓకు వ్యతిరేకంగా నిరసన

ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) ఆంక్షలకు వ్యతిరేకంగా నకిరేకల్‌లో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు మామిడోసు వెంకటేశ్వర్లు, నరసయ్య, సోమయ్య, అనిల్, సైదులు, ప్రభాకర్, నవీన్, శేఖర్, కరుణాకర్, శంకర్ పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు


జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది



పదో తరగతి విద్యార్థినుల నృత్యప్రదర్శన

నల్లగొండ: నారాయణ స్కూల్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు సోమవారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. నల్లగొండ పట్టణంలోని పోలీస్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమాన్ని నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రసాద్, అకడమిక్ డీన్ నిరంజన్, సైదులు జ్యోతిప్రజ్వల చేసి ప్రారంభించారు. శ్రమ, ఏకాగ్రత, పట్టుదలతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ తరుణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అర్జున్ రేఖ, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూస్తాం


స్థలాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: రానున్న వేసవిలో నల్లగొండ పట్టణంలో తాగునీటికి ఇబ్బంది రాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో నీటి ట్యాంకులను పరిశీలించడంతోపాటు, కొత్తగా ఏర్పాటు చేయడానికి స్థలాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి ఆదేశాల మేరకు పట్టణ ప్రజలకు వేసవిలో తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, ప్రజారోగ్య శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

చిట్యాల, నార్కట్‌పల్లి మండలాల్లోని పాఠశాలల్లో సోమవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. –చిట్యాల, నార్కట్‌పల్లి


చిట్యాల: నేరడ జెడ్పీహెచ్‌ఎస్‌లో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు


చిట్యాల: సుంకెనెపల్లిలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో..


నార్కట్‌పల్లి : నెమ్మాని ప్రాథమిక పాఠశాలలో..

నూతన రేషన్ డీలర్ల జాబితా విడుదల

మునుగోడు: మండలంలోని వివిధ గ్రామాల్లో నూతనంగా మంజూరైన రేషన్ దుకాణాలతోపాటు కొంత కాలంగా ఖాళీగా ఉన్న రేషన్ దుకాణాల డీలర్లుగా ఎంపికైనవారి జాబితాను రెవెన్యూ అధికారులు సోమవారం ప్రకటించారు. 15వ తేదీన రాత పరీక్ష, 24వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించారు. పరీక్ష, ఇంటర్వ్యూలో మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ పూర్తిచేశారు. చొల్లేడు గ్రామ రేషన్ డీలర్‌గా యంపల్ల నర్సింహ, చల్మెడ యంపల్ల మహేష్, లక్ష్మీదేవిగూడెం బీసం శ్రీశైలం, రావిగూడెం వరికుప్పల అనిత, గుండ్లోరిగూడెం దొడ్డి సంతోష, గంగోరిగూడెం గోపగోని శ్రావణి, బీరెల్లిగూడెం వెంపర్ల సత్యనారాయణ ఎంపికై నట్లు అధికారులు తెలిపారు.

మర్రిగూడ: మండలంలోని ఖుదాబాక్షపల్లి, శివన్నగూడ, మర్రిగూడలలో నూతన రేషన్ దుకాణాల కోసం ఇటీవల నోటిఫికేషన్ విడుదలకాగా ఆయా గ్రామాల్లో అర్హత కలిగిన వారు పరీక్షలు రాశారు. పరీక్షలో సాధించిన ఉత్తీర్ణత మార్కులతోపాటు ఇంటర్వ్యూ మార్కుల ఆధారంగా ముగ్గురు పేర్ల జాబితాను సోమవారం తహసీల్దార్ బక్క శ్రీనివాసులు విడుదల చేశారు. ఖుదాబాక్షపల్లి మాదగోని శ్రీశైలం, శివన్నగూడ ఊరిపక్క మహేందర్, మర్రిగూడ వెంకటంపేట ఆంజనేయులు ఎన్నికయ్యారు. సర్టిఫికెట్లను పరిశీలించిన అనంతరం వారికి నియామకపత్రాలను అందజేయనున్నట్లు తహసీల్దార్ తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందిస్తున్న జెడ్పీటీసీ రాంరెడ్డి

రామగిరి(నల్లగొండ): ఇటీవల ఆత్మహత్య చేసుకున్న మిషన్ భగీరథ ఉద్యోగి కస్పరాజు నవీన్ కుటుంబానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం తిప్పర్తి మండలంలోని గడ్డి కొండారంలో బాధిత కుటుంబాన్ని జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి పరామర్శించి మంత్రి కోమటిరెడ్డి పంపిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జూకూరి రమేష్, యూత్ అధ్యక్షుడు బద్దం సుధీర్, పాశం సంపత్‌రెడ్డి, చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, రొట్టెల రమేష్, కిన్నెర అంజి తదితరులు ఉన్నారు.

మానవత్వం చాటుకున్న స్నేహితులు


ఆర్థిక సహాయం అందజేస్తున్న స్నేహితులు

మునుగోడు: తమ చిన్ననాటి స్నేహితుడు అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు చందాలు వేసుకుని నగదు పోగు చేసి మృతుడి కుటుంబ సభ్యులకు అందించి మానవత్వం చాటుకున్నారు తోటి స్నేహితులు. మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన నందిపాటి లింగయ్య పది రోజుల క్రితం గుండెపోటుతో మరణించాడు. అతడికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు లింగయ్య చిన్ననాటి స్నేహితులు చందాలు వేసుకుని సోమవారం రూ. 60వేలు అందించారు. కార్యక్రమంలో బొడిగే అశోక్ గౌడ్, పానుగుండ్ల బుచ్చిరాములు, భీమనపల్లి లింగస్వామి, మునుకుంట్ల బలరాం, పతంగి ఆనంద్ గౌడ్, సుక్క లింగస్వామి, బాతరాజు గోవింద్, గంజి రాజ్‌కుమార్, బోయ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

శాలిగౌరారం: గురుజాల గ్రామంలో నిర్మిస్తున్న శ్రీఅన్నపూర్ణసమేత కాశీవిశ్వనాథేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం టీ పీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి రూ. 50 వేలు విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో గురుజాల ఎంపీటీసీ నక్క శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న చామల

నార్కట్‌పల్లి: చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని సోమవారం టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు సురేశ్‌శర్మ ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనం చేసి కిరణ్‌కుమార్‌రెడ్డిని సన్మానించారు.

రామాలయానికి విరాళం

మునుగోడు: మండలంలోని చీకటిమామిడి గ్రామ రామాలయం ఎదుట యాగశాల నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన బుల్లోజి మురారి–గోవిందమ్మ దంపతుల కుమార్తె లక్ష్మి, అల్లుడు ఆంజనేయులు సోమవారం రూ.2 లక్షల విరాళం అందజేశారు. అనంతరం యాగశాల నిర్మాణానికి దాతల చేతుల మీదుగా పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానికులు చిలువేరు సత్తయ్య, తాటికొండ సైదులు, ఆలయ పూజారి, అనంత వెంకన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

కళావేదిక నియోజకవర్గ కోశాధికారిగా రవీందర్

మర్రిగూడ: తెలంగాణ రాష్ట్ర కళావేదిక మునుగోడు నియోజకవర్గ కోశాధికారిగా మర్రిగూడ మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లేటి రవీందర్ ఎన్నికయ్యారు. కళావేదిక జిల్లా అధ్యక్షుడు పందిరి సైదులు సోమవారం రవీందర్‌కు నల్లగొండ జిల్లా కేంద్రంలో నియామకపత్రం అందజేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


నకిరేకల్ : ఏవీఎం స్కూల్‌లో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నకిరేకల్ : పట్టణంలోని ఏవీఎం ఎయిడెడ్ హైస్కూల్‌లో 2003–04 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థుల సోమవారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. తమకు పాఠాలు బోధించిన గురువులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏవీఎం విద్యా సంస్థల అధినేత కందాల పాపిరెడ్డి, ఎయిడెడ్ హైస్కూల్ హెచ్ఎం పోతుల వెంకటనారాయణ, ఉపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, యాదవ్ రెడ్డి, నరసింహారెడ్డి, రాములు, భిక్షమాచారి, హైమావతి, పూర్వ విద్యార్థులు ముద్దం బాలరాజు, రేవంత్, శంకర్‌రెడ్డి, స్వాతి, శార్వాణి, విష్ణు, మహేష్‌రెడ్డి, నల్ల సతీష్, కొంగల మహేష్, శ్యామల దినేష్, గీతచారి, వరికుప్పల వెంకటేష్, సురేష్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: మండలంలోని బి వెల్లంల హైస్కూల్‌లో 2004–05 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు సోమవారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నడిగోటి శ్రీనివాస్, బిల్లా అనిల్‌కుమార్, పులిపాటి విష్ణువర్ధన్, శ్రీవార్ల శ్రీశైలం, పద్మలీల, చుక్క సుమతి తదితరులు పాల్గొన్నారు.


నార్కట్‌పల్లి: బి వెల్లంల హైస్కూల్‌లో ..

క్లుప్తంగా

అంగన్‌వాడీ హెల్పర్లకు పదోన్నతి కల్పించాలి

నల్లగొండటౌన్: అంగన్‌వాడీ హెల్పర్లకు పదోన్నతి కల్పించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా గౌరవాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. విజయలక్ష్మీ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ హెల్పర్లు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో జిల్లా శిశు సంక్షేమ అధికారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఏర్పుల యాదయ్య, అద్దంకి నరసింహ, పోలె సత్యనారాయణ, పి.సరిత, కె.సునంద, ఎం.సుజాత, భానుచంద్ర, ఆండాలు, రేవతి, వెంకటమ్మ, యాదమ్మ, ఇందిర, ఎల్లమ్మ, వజ్రమ్మ, లక్ష్మీ, పద్మ, సుమలత, అనసూయ పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత


పరీక్ష సామగ్రి అందిస్తున్న పూర్వ విద్యార్థులు

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఆ పాఠశాల 1985–86 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు సోమవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్, స్కేళ్లు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి కోయగూర సన్ని, పామనగుళ్ల వెంకటేశం మాట్లాడుతూ పదో తరగతి వార్షిక ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.5116 అందజేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో హెచ్ఎం కొండకింది అంజిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, రత్నం పుష్పనర్సింహ, పూర్వ విద్యార్థులు తాటి ధనుంజయ్య, పైళ్ళ మల్లేశం, కోయగూర లింగస్వామి, మందుల జంగయ్య, అచ్చిన వెంకటేశం, పైళ్ళ వెంకటేశం, శివశెట్టి జంగయ్య పాల్గొన్నారు.

మినీ అంగన్‌వాడీ టీచర్ల అప్‌గ్రేడ్


జీఓ ప్రతిని అందజేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్: మినీ అంగన్‌వాడీ టీచర్లను మెయిన్ అంగన్‌వాడీలుగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల కాపీని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తన క్యాంపు కార్యాలయంలో సోమవారం స్థానిక అంగన్‌వాడీ టీచర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అంగన్‌వాడీ టీచర్లు స్వీట్లు తినిపించి సత్కరించారు.

ఎన్‌హెచ్‌ఆర్‌వో రాష్ట్ర ఉపాధ్యక్షుడికి పురస్కారం

మర్రిగూడ: మండల కేంద్రానికి చెందిన సిలివేరు శేఖర్ నేషనల్ హ్యూమన్‌రైట్స్ ఆఫ్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ప్రపంచ మాతృ దినోత్సవం సందర్భంగా జాతీయ సేవా పురస్కారాల్లో భాగంగా సామాజిక, ఆధ్యాత్మిక రంగానికి కృషి చేస్తున్నందుకుగాను లిటిల్ చాంప్స్ అకాడమి ఆఫ్ ఇండియా, వివేకానందల విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఒంగోలులోని కరవదిలో పలువురికి జాతీయ పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా లిటిల్ చాంప్స్ అకాడమి ఆఫ్ ఇండియా సెక్రటరీ బుచేశ్వర్‌రావు చేతులమీదుగా శేఖర్ జాతీయ పురస్కారం అందుకున్నారు.

స్ఫూర్తి కళాశాలలో వీడ్కోలు వేడుకలు

నార్కట్‌పల్లి: మండల కేంద్రంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సోమవారం వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల ప్రధాన అధ్యాపకుడు సాగి శైలేంద్రకుమార్, కళాశాల వ్యవహర్త ముద్దం నరసింహ, డైరెక్టర్లు దూదిమెట్ల సత్తయ్య, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, కొప్పు నాగరాజు, ముద్రబోయిన మల్లేషం, కావటి సత్తయ్య, తరాల శ్రీశైలం తదితరులు ఉన్నారు.

పరిహారం చెల్లించాలని వినతి

నల్లగొండటౌన్: మృతి చెందిన మిషన్ భగీరథ కార్మికురాలికి పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండలో మిషన్ భగీరథ పథకంలో పని చేస్తున్న సింగం పుష్పలత ఇటీవల మృతి చెందింది. ఆమె కుటుంబ సభ్యులకు రూ.8 లక్షలు ఇస్తామని జీవీపీఆర్ కంపెనీ హామీ ఇచ్చి కేవలం రూ.6 లక్షలు చెల్లించిందని అన్నారు. మిగతా రూ.2 లక్షలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఆయన సోమవారం కలెక్టరేట్‌లో ఏటకు వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట పుష్పలత కుటుంబ సభ్యులు సాన్విత, సాయినందన్, సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ.జాని, ఉయ్యాల రవి, ఎస్‌కె. సలీం, వేముల శేఖర్, సింగం వెంకట్‌లు ఉన్నారు.